
# కీర్తి కండూతి

## వి.సి.ఆర్. కస్తూరి



అది నగరంలో చాలా అధునాతనమైన రెం డంతస్తుల భవంతి. దాని ముందు లాండ్ స్కేప్ అంతా మెర్క్యురీ లైట్ల కాంతి విరజిమ్ముతోంది. ముందు గేటు వద్ద దర్వాన్ హుందాగా నిలబడ్డాడు.

ముందు హాలులో సుమన్‌బాబు సిల్కు లాల్చీ, ధోవతి ధరించి పేపరు చదవటంలో నిమగ్నమై ఉన్నాడు. అరు పదుల వయసు దాటిం దన్నట్లు ప్రస్ఫుట మయ్యే బట్టతల. తేజోవంతమైన ముఖవర్చసు యౌవనంలో ఇతగా డెక అందగా డయ్యే ఉంటా డని తెలుపుతూంది. పక్కనున్న టీపాయ్ మీద ఉన్న ప్లేట్‌లో జీడిపప్పు ఒక్కొక్కటీ తీసుకుని నములుతున్నాడు.

దూరంగా డైనింగ్ టేబుల్ వద్ద కూర్చున్న ఆ రేళ్ల మనుమరాలు అపర్ణ - "తాతయ్యా! తాతయ్యా!" అని ఏదో అడుగుతూ పరుగెత్తుకుని వస్తోంది.

"ఏమి టమ్మా అప్పూ! టిఫిన్ తిన్నావా?"

"తిన్నాను కానీ, నా కో కథ చెప్పవూ?"

"ఇప్పుడు కా దమ్మా! రాత్రికి చెబుతా."

"ఊఁ ...ఊఁ ... ఇప్పుడే చెప్పాలి. ...ఊఁ ..." అంటూ ఆ లేత పిడికిళ్లతో తాతయ్య గుండె మీద గుద్దుతూ ఒళ్లో కూర్చుని మారాం చేస్తోంది. సుమన్‌బాబు ఆమె ఆ చిట్టి పట్టుకు పరవశించి ముద్దులు పెట్టి దగ్గరకు తీసుకున్నారు.

"నా చిట్టి తల్లీ! చెబుతా నమ్మా విను."

"మంచి రాజు కథ చెప్పు తాతయ్యా!"

"అనగా అనగా ఒక రాజు. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు. ఏడుగురూ వేట కెళ్లి ఏడు చేపలు తెచ్చారు."

"ఆ కథ వద్దు తాతా! రోజూ అదే కథ చెబుతావు."

ఇంతలో దర్వాన్ వచ్చి గుమ్మం దగ్గర నిలబడి, "సాబ్! తమ కోసం పేపరు మనిషట ... మిమ్మల్ని కలవాలట."

"లోపలకు పంపు."

ఓ ముప్పై ఏళ్ల యువకుడు గుబురైన గడ్డంతో ఉన్నవాడు వచ్చాడు. "గుడ్ ఈవెనింగ్, సార్! నేను 'చిత్రసీమ' విలేకరిని. సంక్రాంతి ప్రత్యేక సంచికకు స్పెషల్ ఫీచర్ కింద మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసి కవర్ చేయాలని వచ్చాను."

"ప్రజల దృష్టి నుంచి మరుగున పడిపోయిన వృద్ధ నటుడిని. ప్రస్తుత తరానికి నేను చెప్పే దేముంటుంది?"

"అలా కాదు, సార్! పాతిక సంవత్సరాలకు పైగా ఎన్నో హిట్ చిత్రాలలో నటించి ప్రఖ్యాత నటుడుగా చెలామణీ అయిన మీ నుంచి ఎన్నో విషయాలు వినాలని యువత ఉవ్విళ్లూరుతోంది."

"నో, నో! ఆ ఆర్క్ లైట్లు, తలుకు బెళుకుల మత్తు వదిలి ప్రశాంతంగా నా శేష జీవితం గడుపుతున్నాను. ఇప్పట్లో నేను చెప్పే దేం లేదు. దశాబ్దం నుంచి ఈ ప్రజా బాహుళ్యానికి దూరంగా జరిగిపోయి నా కుటుంబంతో నిశ్చింతగా జీవిస్తున్నాను. మీ పత్రికల ప్రశంసలూ వద్దు, ఆ ప్రేక్షక సందోహపు అభిమానమూ వద్దు. నేను ఆ పోరాటంలో అలసిపోయాను. లీవ్ మీ ... లీవ్ మీ. యు కెన్ గో!" అంటూ కొద్దిగా గట్టిగా అరిచాడు సుమన్‌బాబు. పెద్దగా నిట్టూర్చి మనుమరాలు అపర్ణను ఎత్తుకుని లోపలకు దారితీశాడు.

ఆ కేకలకు బయట నుంచి దర్వాన్, లోపల నుంచి కోడలు విశాలి ఆ హాలులోకి వచ్చి అచేతనంగా నిలబడ్డారు.

దర్వాన్ స్ప్రింగ్ డోరు తెరచి విలేకరికి దారి చూపిస్తుంటే అతను దెబ్బతిన్నవాడిలా చిన్నబుచ్చుకుని ముందుకు కదిలాడు. విశాలి కూతురు అపర్ణను మావయ్య చేతుల్లోంచి తీసుకుని - "మామయ్యా! మీ మూడ్ డిస్టర్బ్ అయిం దనుకుంటాను. బ్లాక్ కాఫీ తీసుకు రమ్మంటారా?"

"థాం క్సమ్మా! అబ్బాయి ప్రకీర్తి ఫ్యాక్టరీ నుంచి రాలేదా?" అంటూ డైనింగ్ టేబుల్ వద్ద చతికిలబడి శివ పురాణం పుస్తకం పఠిస్తున్నాడు.

క్షణంలో పరుగులాంటి నడకతో పొగలు కక్కే బ్లాక్ కాఫీతో ప్రత్యక్షమయింది.

సుమన్‌బాబుకు రాత్రివేళ 4, 5 కప్పులు బ్లాక్ కాఫీ తాగటం అంటే చాలా ఇష్టం.

అతని మన సెరిగిన విశాలి ఒక పెద్ద ఫ్లాస్కులో బ్లాక్ కాఫీ పోసి టేబుల్ మీద పెడుతూ - "మీరు ఆ విలేకరిని కసిరికొట్టా రంటే మీ మనసుకు చాలా పెద్దగా గాయం తగిలిన ఫ్లాష్ బాక్ ఉండాలి. మీ మనసుకు ఊరట చెందుతుం దనే నమ్మక ముంటే మీ నుంచి నాకు వినాలని ఉంది."

"అమ్మో! నీకు కూడా ఫ్లాష్‌బాకులూ, వగైరా మా సినీ పరిభాష వంటబట్టేసిందే! అపర్ణ ఎలాగూ పడుకుంది. మీ ఆయన బంజారాలో మీటింగ్ అయి ఇంటి కొచ్చేసరికి ఎలాగూ లే టవుతుందిగా! అందునా నువ్వు అనుకూలవతి అయిన భారత గృహిణి వాయె - భర్తతోనే భోజనం చేయా లనే సంప్రదాయం - ఓ.కే! నీకు ఓపిక ఉంటే చెబుతా నమ్మా!"

"చెప్పండి మావయ్యా! నాకు నిద్ర రావటం లేదు. బహుశా చాలా ఆసక్తిదాయకంగా ఉంటుం దనే కుతూహలంగా ఉంది వినటానికి" అని కుర్చీలో కొంగు నిండుగా కప్పుకుని కూర్చుంది విశాలి.

"నే చెప్పబోయే ఫ్లాష్ బాక్ పెద్ద కథ! కీర్తి ధనం అనే ఈ రెండు వస్తువుల వలయంలో చిక్కుకుని ఒక్కొక్క మెట్టూ ఎక్కుతూ నీ కళ్ల ముందు మీ రనుభవిస్తున్న ఈ భోగభాగ్యాల వెనుక నా కథ విను, తల్లీ, చెబుతాను" అంటూ గట్టిగా ఊపిరి పీల్చి సెగలు కమ్ముతున్న కాఫీని ఒక పెద్ద గుక్కలో తాగేశాడు సుమన్‌బాబు.

** ** **

"మాది ఒక సామాన్యమైన మధ్యతరగతి కుటుంబం. మా తండ్రి ప్లీడరు వృత్తి చేస్తూ మా ఇద్దరి అన్నదమ్ములను చదివిస్తే, మా అన్న సుబ్బరామయ్య మా తండ్రి క్రమశిక్షణ తు.చ. తప్పకుండా అనుసరించి డాక్ట రయ్యాడు. నేను బి.కాం. చదివే కాలేజీ రోజుల నుంచీ నా కుండే ఇతర వ్యాపకాలతో చదువు మీద కన్నా సాహిత్య నాటక రంగాల మీదే ఆసక్తి ఉండేది. శ్రీహరి అని నాకు మంచి మిత్రుడు. రచనలు బాగా చేసేవాడు. అతని ప్రేరణతో మేం కొందరం కలసి కాలేజీ బయట 'రసమయి' అని ఒక నాటక సమాజం స్థాపించి ముమ్మరంగా నాటకాలు వేయడం, తదుపరి పుట్టిన కాకినాడ సరిహద్దులు దాటి ఊరూరా ప్రదర్శించటంతో మా నాటక జిజ్ఞాస ఒక అకుంఠిత దీక్షగా రూపు దాల్చింది. మాలో తీరని తపన ఎన్నో పరిషత్తు నాటకాలలో పాల్గొనే దశలో మూడు సంవత్సరాల డిగ్రీ పూర్తి చేయటానికి అయిదేళ్లు పట్టింది.

"మే మంతా తండ్రిచాటు బిడ్డలమే అయినందున ఒక రిద్దరు డబ్బున్న కుర్రాళ్లు తప్పించి నేనూ, శ్రీహరి నాటక ప్రదర్శన ఖర్చులు భరించడానికి భాగస్థులం కావటానికి ఇంట్లో చేతికొచ్చిన వస్తువు దొంగిలించి, అది అమ్మేసి థియేటరు ఖర్చు, పోటీ నాటకాల ఖర్చులు వగైరా మేం భరిస్తూ ఎన్నో కష్టనష్టాల కోర్చి అహోరాత్రాలూ అవిరామంగా నాటక సేవే మా ఊపిరిగా చేస్తున్న ఆ తపః ఫలితంగా మా ఇద్దరికీ ఆంధ్రదేశం నలుమూలలా ఉత్తమ నటుడుగాను, ఉత్తమ రచయితగాను ఎక్కడ కెళ్లినా బహుమతులు, ప్రశంసలు, షీల్డులు!

"కొన్నాళ్లకు శ్రీహరి మంచి ఇతివృత్తాలతో కుటుంబ గాథలు నాటకాలుగా రాసేవాడు. మా సమాజమే ఆ నాటకాలను ప్రదర్శించేది. ఆ సంవత్సరం మద్రాసులో ఒక ప్రతిష్ఠాత్మకమైన పోటీ నాటకాలు జరుపుతోంది 'నెఫ్కా' అనే సంస్థ. ఉత్తమ ప్రదర్శనకు రు.5,000 బహుమతి ఆకర్షణ. అందులో బహుమతులు పొందటం ఒక ఉత్తమ కళాకారుడికి మరపురాని యోగ్యతా పత్రం!

"శ్రీహరి 'అసురసంధ్య' అనే రసవత్తరమైన నాటకం రాశాడు.


"అందులో క్లిష్టమైన హీరో పాత్రకు నన్ను ఎంపిక చేశారు.

"నిద్రాహారాలు కూడా త్యజించి రిహార్సల్సు వేశాం.

"అన్ని రకాలుగా తయారై కాకినాడ 'సూర్య కళామందిరం'లో టెస్ట్ ప్రదర్శ ఏర్పాటు చేశాం. ప్రేక్షకులంతా ఆ నాటకాన్ని ఓ ఉత్తమ కళాఖండం అని మా జబ్బలు చరిచారు. పత్రికలు వేనోళ్ల పొగిడాయి. పోటీ నాటకాని కెళ్లటానికి మాకు కొండంత ధైర్యం వచ్చింది.

"మా సమాజంలో టెక్నీషియన్లు, నటీనటులు మూటా ముల్లె సర్దుకొని సర్కారు ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు ప్రయాణ మయ్యాం.

"కేసరీ హైస్కూలులో మా సమాజానికి బస ఏర్పాటయింది. ఆ పోటీ ఉత్సవాలు ప్రతిరోజూ హేమాహేమీల వంటి బృందాల ప్రదర్శనతో హోరెత్తిపోతోంది. ప్రతిరోజూ ఎంతోమంది సినిమా పరిశ్రమలోని ప్రముఖులు వచ్చి ప్రదర్శనలు తిలకిస్తున్నారు.




"మాది ఆఖరి రోజు ప్రదర్శన!

"బహుమతి ప్రదానం ఆఖరి ఘట్టం.

"మాలో ఉత్సాహం ఉరకలు వేసి పోటా పోటీగా నటించాం.

"అన్ని నాటకాల ప్రదర్శనలు పూర్తయ్యాయి. రంగులు తుడుచుకుని మా నటీ నటుల బృంద మంతా ఒక మూల ప్రేక్షకుల మధ్య కూర్చున్నాం. మా అందరిలో తుది పోటీ ఫలితాలు ఎలా ఉంటాయో, ఎవరికి బహుమతు లొస్తాయో అనే ఉత్సుకత! - అదొక పోటీ పరీక్షకు వెళ్లినంతటి టెన్షన్!

"ప్రేక్షకులలో కొందరి విమర్శకుల అంచనాలు, చర్చలు.

"తెర లేచింది. అధ్యక్ష ప్రసంగం అనంతరం కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది. నిర్వాహకులు హడావుడిగా షీల్డులు స్టేజికి ఒక మూల అలంకరించి వేదికను సిద్ధం చేసుకుంటున్నారు.

"మైకులో ఓ గొంతు ఇక బహుమతి ప్రదానం అనే ప్రకటన.

"ఒక్కొక్క పేరు ప్రకటించబడుతోంది. ఆ యా కళాకారులు వేదిక నెక్కి బహుమతు లందుకుంటున్నారు. హాలు మార్మోగే కరతాళ ధ్వనులు. ఆ ప్రజాబాహుళ్యపు ప్రోత్సాహ ప్రకటనా వర్షమే కళాకారుడిని వెర్రెక్కించే పరిమళ భరిత పన్నీటిజల్లు!

"ద్వితీయ ఉత్తమ ప్రదర్శన - "రసమయి కాకినాడ వారి అసురసంధ్య నాటకం." - హాలు దద్దరిల్లుతోంది. ఒక్కసారి నన్ను నేను నమ్మలేకపోయాను. శ్రీహరిని కుదిపి వేదిక మీదకు తోశాం. మళ్లీ అవే చప్పట్లు. వేదిక నెక్కి శ్రీహరి ఒక రోలింగ్ షీల్డు, నగదు ఉన్న కవరూ అందుకుంటున్నాడు. దాని వెంటనే మైకులోని గొంతు మళ్లీ -

"ఉత్తమ నటుడు - రసమయి కాకినాడ వారి అసుర సంధ్య నాటకంలో గిరి పాత్రధారి 'సుమన్‌బాబు'."

"నా ఒళ్లు పులకరిస్తోంది. అడుగులు తడబడుతున్నాయి. చప్పట్ల హోరులో నా వర్చస్సు కోటి కాంతులుగా వెలుగుతోంది. ఆ ఆనందం, ఆ తృప్తి, ఆ ఘడియ నా జీవితంలో ఒక మరపురాని ఘట్టం.

"నా చుట్టూ ఉండే మనుష లందరి కంటే ఎంతో ఉన్నతుడుగా ఆకాశమంత ఎత్తుకు పెరిగిపోయిన మధురానుభూతి.

"ప్రముఖ సినీ దర్శకులు బహుమతి ప్రదానం చేస్తూ నా నటనను వేనోళ్ల పొగడుతూ కరచాలనం చేశారు. నన్ను మా 'రసమయి' వాళ్లు వేదిక మీద నుంచి పూలదండలతో ముంచెత్తి మోసుకుంటూ తీసుకుపోతుంటే ప్రేక్షకు లెందరో పూలవాన! ఫ్లాష్ కెమెరాల మెరుపులు! కొందరు ఆటోగ్రాఫ్‌ల కోసం నన్ను చుట్టుముట్టారు.


"జనం సద్దుమణిగారు. మేం ఒక్కొక్కరం ఆ నాటకానికి ఎంత శ్రమ పడ్డదీ, ఎలా కృషిచేసిందీ చర్చించుకుంటూ మా ప్రదర్శన సామగ్రి సర్దుకుంటున్నాం. పోటీ నిర్వాహక కమిటీ మెంబరు ఒకాయన మా దగ్గరకు వచ్చి నా గురించి వాకబు చేసి దగ్గరకు వచ్చాడు.

"సుమన్‌బాబు గారూ! ప్రముఖ సినీ దర్శకులు జి.ఎస్. రెడ్డిగారు ఒక క్రైమ్ సినిమా తీస్తున్నారు. అందులో మీకు విభిన్న పాత్రకు అవకాశ మిస్తారట. కమిటీ రూమ్‌లో కూర్చున్నారు. ఇది ఒక అపూర్వ అవకాశం! మీ రొకసారి రండి, మాట్లాడుదాం" అన్నారు.

"నడవండి వెడదాం" అని, శ్రీహరిని తోడు తీసుకుని ఆయన వెంట నడిచాం.

** ** **

"మా సమాజ మంతా ఈ ఛాన్సు వదులుకోవద్దని, ఈ అరుదైన అవకాశం నా జీవితంలో ఒక పెద్ద మలుపనీ న న్నెంతో ప్రోత్సహించి నన్ను మద్రాసు ప్రయాణం కట్టించారు. శ్రీహరి కూడా నాతోపాటు రైటర్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి నాతోపాటు రావటం నిర్ణయ మయింది.




ఉదాహరణ

"కాకతాళీయానికి ఒక ఉదాహరణ చెప్పరా గోపీ!" అడిగాడు టీచర్.

"రోడ్డు మీద నిల్చున్న వాళ్ల మీదకు వంతెన మీది రైలు ఎగిరి వచ్చి పడటం సార్!"

రశ్మి [గుంటూరు]




"కాని మా ఇంటి వాతావరణం పూర్తిగా దీనికి భిన్నంగా ఉండటం నాలోని శక్తిని కొంత కృంగదీసింది. మా తండ్రి నన్ను చదువు తగలేసుకుని ఈ నాటకాలు, సినిమాలూ కూడూ, గుడ్డా పెడతాయా అని, కుటుంబం అప్రదిష్ఠపా లవుతుందనీ , మా చెల్లెలి కెవ్వరూ పిల్ల నివ్వరనీ తిట్టిన తిట్టు తిట్టకుండా నీరు కార్చటం, నా తల్లి ఒక వక్క ధైర్యమిస్తున్నా ఏమీ· చెప్పలేని నిస్సహాయత.

"ఏది ఏమైనా నేను మద్రాను వెళ్లి తీరాలని మా అన్నయ్యకు నా నిర్ణయాన్ని తెలియజేస్తే వాడు మెల్లిగా మా నాన్న చెవిన వేయగానే ఆయన కోపం తారాస్థాయికి చేరుకుంది. తన మాట నెదురించి·గడప దాటితే మళ్లీ గుమ్మం తొక్క నవసరం లేదని ఆయన చేసిన చండశాననం నాలో ఇంకా కసిని పెంచింది.

"నేనూ, శ్రీహరి మిత్రు లందరి అండదండలతో మద్రాను చేరాం. కొన్నాళ్లు ఒక చవకబారు లాడ్జి, సినిమా కంపెనీలలోనూ కాపురం.

"నేను ఆ క్రేమ్ సినిమా షూటింగ్ హడావుడిలో వడ్డాను.

"శ్రీహరి కొత్తగా అయ్యే వరిచయాలతో రోజూ కొన్ని సినిమా కంపెనీల చుట్టూ తిరగడం మొదలుపెట్టాడు. 'మొనగాడు' సినిమాలో నా పాత్రకు నా స్వంత గొంతుక సరిపో దని డబ్బింగ్ చేయా లన్నారు. చాలా నాటకాలలో మైకు కూడా లేకుండా నేను నటించిన నా ప్రతిభను ఇక్కడ వీళ్లు ఇలా నీరుకార్చేయడం చూస్తే నాకే మతిపోయింది.మొదటి ఛాన్సు కదా అదృష్టం ఎలా ఉంటుందో నని వా ళ్లేం చెబితే దానికి గంగిరెద్దులా తల ఊపి అంగీకరించటమే నా వంతు అయింది. చాలా పట్టుదలతో పాత్రలో లీనమై నటిస్తున్నా నా స్వంత గొంతును ఉపయోగించని కారణంతో నాలో ఒక మూల కొద్దిపాటి నిరాశే చోటు చేనుకుంది.

"ఇంతలో శ్రీహరికి తమిళ సినిమాల డబ్బింగ్ రచయిత దగ్గర సహాయకుడుగా ఛాన్సు దొరికింది. బ్రోకర్లకు కమిషన్లు, వగైరాలు చెల్లించగా అతనికి వచ్చేది అంతంతమాత్రంగానే సరిపోయేది. అతిరథ మహారథులైన ఇతర నటుల సమిష్టి సహకారంతో చిత్ర నిర్మాణం దిగ్విజయంగానే పూర్తయింది. సెన్సార్ వగైరాల ఇతర పనుల వలన రిలీజు రెండు నెలలు ఆలస్య మవుతుందని, ఈ చిత్రం రిలీజు తర్వాత రెస్పాన్సు చూసి కబురువంపుతా మనీ ఆ సినిమా డైరెక్టరు మహాశయుడు అదే నా మొదటి చిత్ర మనే మిషపై నా కేదో మహోపకారం చేసేసినట్లుగా ఫీలయిపోయి మా ఊరికి బం డెక్కమని వెయ్యి రూపాయలు పారితోషికంగా చేతుల్లో పెట్టి చేతులు కడుక్కున్నాడు.

"ఇక నేనూ, శ్రీహరీ భవిష్య కార్యక్రమంగా ఇళ్ల వేటలో విసిగిపోయి ఒక సుందరమ్మాళ్ అనే ముసలావిడ ఇంటి ముందు వాటా అరుగులాంటి గదికి తడికలు కట్టించుకుని అదే బాత్‌రూమ్, అదే డైనింగ్ హాలు, అదే బెడ్‌రూమ్‌గా భావించుకోవాలనే షరతుపై మా ఇద్దరి యావ దాస్తి అయిన రెండు ట్రంకుపెట్టెలతో ఆ అద్దె ఇంట్లో ఓ శుభముహూర్తాన కాపురం పెట్టాం.

"మద్రానులో సినిమావాళ్లకు ఇల్లు దొరకడం చాలా కష్టమట.

"మా పుణ్యవశాన రూ.14 నెల అద్దెకు ఆ అరుగు ఇల్లు దొరికింది.

** ** **

"నా మొదటి పారితోషికంతో మద్రాను నగరంలో సినీ కంపెనీల చుట్టూ ఒక నెల తిరిగేసరికి డబ్బు నీళ్లలా కరిగిపోయింది. ఇక నేను ఒంటరిగా కాకినాడ ప్రయాణానికి సిద్ధమయ్యాను. శ్రీహరి మద్రానులోనే ఉండి తన అదృష్టాన్ని వినుగుచెందని విక్రమార్కుడిలా సాధిస్తా నన్నాడు.

"నాకు ఆ మొదటి సినిమా రిలీజయిన సమయంలో తెలుగు ప్రేక్షకుల మధ్య పుట్టిన తెలుగు గడ్డ మీద ఉండా లనే కాంక్ష వట్టి పీడించి నన్ను వెనక్కు తీసికెళ్లింది. కాకినాడ చేరగానే స్నేహితుల ఇళ్లలో గడుపుతూ మా నాన్న ఇల్లు వదిలేటప్పుడు పెట్టిన ఆంక్షలు వేధిస్తూ, ఇంటి ముఖం చూడటానికి నాకు శక్తి చాలలేదు.

"అది 'మొనగాడు' సినిమా రిలీజైన రోజు.

"మెయిన్ రోడ్డు జంక్షన్ మజీదు కూడలి వద్ద 'నా సినిమా కట్ అవుట్' నిలబెట్టారు. నా స్నేహ బృందం ఆ కటవుట్‌ను నిలువెత్తు దండలతో ముంచెత్తారు.

"మొదటి మార్నింగ్ షో విడుదలకు పొలిమేర నుంచి ఓపెన్ టాప్ జీప్‌లో నిలబెట్టి వెనుక మోటారు సైకిళ్లు వెంబడిస్తుంటే క్రౌన్ టాకీస్ వరకు ఊరేగింపుగా తీసుకు వెళ్లారు నన్ను.

"దారి పొడుగునా ప్రేక్షకుల పూలవాన.

"మన ఊరి వర్ధమాన నట కిశోర సుమన్‌బాబు వర్ధిల్లాలి!

"దిక్కులు పిక్కటిల్లేలా కేకలు. ఎంతోమందితో దారిపొడుగునా నా ఫోటోలు. మిఠాయి కొట్లవారు, బట్టల దుకాణాలవాళ్లు, వగైరా వ్యాపార ప్రముఖులు మా జీపును ఆపి వాళ్ల దుకాణాల ముందు నాతో కలసి ఫోటోలు తీయించుకున్నారు.

"ఇంతటి జనకోలాహలపు అభిమాన వరంపరకు కళాకారు డెంతగా ఉప్పొంగిపోతాడు. ఈ అపూర్వ ఘట్టానికి కళాకారుడు చిరు హృదయం ఎంతగానో స్పందిస్తుంది.

"ఆ చిత్రంలో నా నటనకు ప్రేక్షకుల గుర్తింపు బాగానే వచ్చింది.

"తర్వాత అదే నిర్మాతగాని, మ రెవరు కాని నన్ను వలకరించివారు లేకపోవడంతో కాకినాడ కదలలేదు.

"మా అన్నయ్య నాన్నకు నచ్చచెప్పి ఇంటికి తీసుకు వెళ్లాడు. ఇక నాటకాలు వేయనని ప్రమాణం చేయించాడు నాతో. మళ్లీ ముఖానికి రంగు వేసుకోలేదు.

"మా సమాజ కార్యకర్తలలో ప్రముఖులు త లో దిక్కుకూ చెదిరిపోవడంతో కార్యక్రమాలు సన్నగిల్లి ఆఫీసుకు తాళం పడింది.

స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలలో వక్తగానో, ముఖ్య అతిథిగానో నన్ను ఆహ్వానించటం, వరిచయస్థులైన పోటీ నాటక వరిషత్తులలో న్యాయ నిర్ణేతగా ఉండమని కోరడం వలన పూర్తిగా నాటక కళకు దూరమైపోలేదు.

"మా నాన్న పోరుతో గజనీ మహ్మద్ దండయాత్రలా హిందీ పేవరుకు అవిరామంగా అయిదుసార్లు అటెండ్ చేసి ఆఖరిసారి బి.కాం. డిగ్రీని సాధించాను. రోజులు యాంత్రికంగా దొర్లిపోతున్నాయి. శ్రీహరి అప్పుడప్పుడూ ఉత్తరాలు రాస్తూనే ఉన్నాడు. శ్రీహరి నుంచి రూ. 50 మనియార్డరు రాకపోతే మద్రాను ధ్యాన వదిలి ఏణ్ణర్ధం దాటిపోతోంది. ఒక ప్రముఖ కెమెరామెన్‌తో అసిస్టెంటుగా పనిచేసిన సాయివాసు అనే ఆయన అడవి బాపిరాజుగారి 'అంశుమతి' అనే చారిత్రాత్మక చిత్రం తీయబోతున్నారట. దానికి సంభాషణలు శ్రీహరే సమకూరుస్తున్నాడట.

"ఆ చిత్రానికి కథా నాయకుడు రాజకుమారుడు పొడగరి, సుందరరూపుడు, ధీరోదాత్తుడై ఉండటం లవన శ్రీహరి నా గురించి చెప్పి అన్ని విధాలా నేను ఆ పాత్రకు మరో రూపమని చెప్పా నని, వెంటనే బయలుదేరి రమ్మని డబ్బు వంపిన వైనం వేరే ఉత్తరంలో రాశాడు.

"దానితో నాలో నిద్రాణమైన నటనా శక్తి మళ్లీ శక్తి పుంజుకుంది.

"సమయం చూసి విషయం ఏకాంతంగా అమ్మతో చర్చించాను.

"మొదటిసారి అన్నయ్య ఏదో నచ్చచెబితే నాన్న సమాధానపడ్డారని, ఈసారి మళ్లీ అదే వేషం వేస్తే పెద్ద రభసే జరుగుతుందనీ, ఇంకోసారి క్రమశిక్షణకు మరో అవతారమైన నాన్నకు నచ్చచెప్పడం తన తరం కాదని, మద్రాను వెళ్లే ఆలోచన విడవమని చెప్పింది. స్టేట్ బాంకు మేనేజరుగా ఉంటున్న మావయ్య సహాయంతో బాంకు వరీక్షకు కూర్చుంటే జీవితానికి ఢోకా ఉండదని మరీ మరీ చెప్పింది.

"తల్లి చెందే వేదన నాకు చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లే అయింది.

"శ్రావణంలో చెల్లె పెళ్లి కని శ్రావణ గౌరీ వ్రత
చేయించారు. పది రోజులలో చెల్లెలు రమ పె
ఇల్లంతా చుట్టాల హడావుడి.

"మనసు వంచకళ్యాణియై మద్రాసు రోడ్ల మీ
పరుగెడుతుంటే గుండె దిటవు చేసుకుని మర్నా
తెల్లవారు జామునే పాలవాడు కూడా రాకుండా
ముందే సర్దుకున్న సూట్‌కేస్ చేతపట్టి నిద్రలో ఉన
తల్లికి నమస్కరించి ఇంట బయటకు అడుగువేశాన
భారంగా ముందుకు కదిలాను.

"భూనభోంతరాళాలు బద్ధలైనా న
సుమన్‌బాబుగా తిరిగి రాకూడదు. అదే పట్టుదల! అ
హిమాలయ శిఖరాగ్రాల నధిరోహించాలనే ఆ
తిరోగమనం లేదు.

"ట్రైన్ టైము వరకు స్టేషన్ దగ్గర ఉన్న మిత్రుని ఇంట్లో గడిపి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు చేరాను. శ్రీహరి స్టేషన్‌కు వచ్చాడు. వాడి రూము పాండీబజార్ చెట్టియార్ మేడమీద ఔట్ హౌస్. గదిలో సామాను వగైరాలు చూడగానే శ్రీహరి నిలదొక్కుకుంటున్నాడనిపించింది నాకు.

" ఆ రాత్రి నిద్ర లేకుండా ఎన్నో కబుర్లు చెప్పుకున్నాం. ఈ ఏడాదిన్నరలోనూ శ్రీహరి రచయితగా చాలా చావు దెబ్బలు తిన్నాడట. కొందరు ప్రొడ్యూసర్లు తన కథలు విని, కొందరు దొంగచాటుగా రికార్డు చేసుకుని మరుసటి నెలే అదే కథ సినిమాగా రిలీజు చేయగానే దిగ్భ్రాంతి చెంది నిస్సహాయంగా ఉండిపోయిన సంఘటనలూ, నిర్మాతల పేరిట రచనలు రాయించుకుని తనను ఘోస్ట్ రైటర్‌గా మిగిల్చేసి తృణమో, పణమో చేతిలో పెట్టిన అతిరథ మహారథ లబ్ధప్రతిష్ఠులైన రచయితలూ, శాసించి తన రచన కింత పారితోషికం కావాలని అడిగినప్పుడు "ఈ మద్రాసు నగరంలో ఒక క్వార్టర్ విస్కీబాటిల్‌కు సినిమా పాటలు, సినీ కథలు రాసే కవిగాళ్లుంటే నువ్వే మొనగాడు కవివా" అని అవహేళన చేసిన సంఘటనలూ, దొంగచెక్కు లిచ్చి డబ్బు లెగవేసిన మహా మాయగాళ్లైన నిర్మాతల అనుభవాలతో శ్రీహరి ముదిరిపోయి మరో మొనగాడై ఈ రోజు చిత్రసీమలో దొంగల్నీ దొరల్నీ దొంగల్లో దొరల్నీ గుర్తుపట్టగలిగే ప్రతిభ ఎలా సాధించిందీ వివరిస్తే వాడు ఎన్ని ప్రయాసలు పడిందీ అర్థ మవుతుంది.

"నన్ను డైరెక్టరుకు శ్రీహరి పరిచయం చేశాడు. స్క్రీన్ టెస్ట్ డ్రెస్‌లతోపాటు చేశారు. అగ్ర నటులు పౌరాణిక పాత్రలు ధరించేవాళ్లు చిత్రసీమను చలాయిస్తున్న రోజులు. నేను ప్రత్యామ్నాయంగా ఉండి నిర్మాతలకు అందుబాటులో ఉండగల వర్ధమాన నటుడ నని ప్రెస్‌మీట్‌లో చెప్పారు.

"సినీ పత్రిక లెన్నో నా షూటింగ్ ఫోటోలు ప్రచురించాయి.

"ఈ మధ్యలో పత్రికల ప్రచారం చూసి సుబ్బిరెడ్డి గారని ఒక ప్రముఖ నిర్మాత సంగీతాత్మక చిత్రంలో హీరో పాత్రకు బుక్ చేసుకుని అడ్వాన్సుగా రెండు వే లిచ్చి అగ్రిమెంటు కూడా రాయించుకున్నారు.

"నన్ను మళ్లీ మద్రాసు తీసుకొచ్చిన మొదటి సినిమా అంశుమతి షూటింగూ, ఈ సంగీతాత్మక చిత్రం ఒకే నెలలో పూర్తయినా అంశుమతి అయిదు రీళ్లు దాటి, సాగక మధ్యలో పెట్టుబడి కొరతతో ఆగిపోయింది. ఆ రెండవ చిత్రం ముమ్మరంగా ముస్తాబులు పూర్తి చేసుకుని విడుదలయింది.

"కలెక్షన్లలో బాక్సాఫీసు రికార్డులు బద్ధలుకొట్టింది. నిర్మాత సుబ్బిరెడ్డిగారు పారితోషికంగా 20 వేలు ముట్టజెప్పారు.

"సుమన్‌బాబుకు బాంక్ ఖాతా ప్రారంభమైన రోజు.

"ఒక్కొక్కరే నిర్మాతలు రావడం, అడ్వాన్సు లివ్వటం, షూటింగులు ... హడావుడి. శ్రీహరి సలహాతో డేట్స్ కోసం పి.ఎ. కూడా ఏర్పడ్డాడు.


"రిక్షా కార్మిక పాత్ర నుంచి పోకిల్లా పాత్రలూ, ఎన్నో విభిన్నతలు ప్రదర్శించే పాత్రలు దొరికాయి. పారితోషికాన్ని దశలవారీగా పెంచుకుంటూ పోయాను.

"ఇంతింతై వటు డింతై ... అన్నట్లుగా కీర్తి మెట్లు ఎక్కుతున్నాను. కొత్త నిర్మాతలకు డేట్స్ ఇవ్వటానికి కష్టమైపోతోంది.

"ఇదే మద్రాసు రోడ్ల మీద నేనూ, శ్రీహరీ బస్సుల్లో, కాలినడకన వెళ్లేవాళ్ళం. ఈ రోజూ ఇద్దరం చెరో కార్లో తిరిగే స్థాయిలో ఉన్నాం.

"అలా పది వసంతాలు గడిచిపోయాయి.

"నాన్న పోవటం, అమ్మ బెంగతో నన్ను చూడాలని ఉత్తరం రాయడంతో కాకినాడ మీదకు దృష్టి మళ్లింది. కాకినాడ వదలి వస్తున్నప్పుడు నాన్న - 'నా మాట జవదాటి గడప దిగితే నీకు పిండతర్పణం చేసి, నాకు ఒక్కడే కొడుకు మిగిలా డనుకుంటాను. నేను బతికుండగా నా పిత్రార్జితపు ఆస్తిలో చిల్లిగవ్వ నీకు ఇవ్వను' అన్న ఆ కటువైన మాటలు నా మనఃఫలకం మీద చెరిగిపోలేదు. అన్నయ్య కూడా డాక్టరై రెండుచేతులా సంపాదిస్తున్నాడు. చెల్లెలు రమ భర్త ఇంజనీరుగా వైజాగ్‌లో ఉద్యోగం.




చస్తే?

ఓ బార్లో చిత్తుగా తాగి ఇంటికి వచ్చాడు ఓ దేవదాను.

భార్య ఏడుస్తూ అంది - "నేను చస్తే తాగనని నా చేతిలో చేయి వేసి మరీ ప్రమాణం చేశారుగా!"

"అవును. నేను చస్తే తాగను." ముద్ద ముద్దగా చెప్పాడు దేవదాను.

బి. వి. ఎస్. బాబు [తెనాలి]



"అమ్మ సలహాతో రమ ఇంటికి వెళ్లి ఆడపడుచు కానుకగా 25 వేలు చెక్కు ఇస్తే రమ ఎంతో సంబరపడింది. రమ స్నేహితులు, ఇరుగు పొరుగు వాళ్లు నన్ను చుట్టుముట్టి ఫోటోలు తీయించుకోవటం, ప్రశ్నల వర్షం కురిపించి, చుట్టం చూపుగా వచ్చిన నాకు ఒక్క రోజు దాటి ఉండలేని పరిస్థితి అయిపోయింది.

"కాకినాడ తిరిగి వచ్చి అమ్మకు చేతిలో ఉంచుకోమని వద్దన్నా పదివేలు చేతిలో పెట్టాను. నాన్న ఉన్నన్నాళ్లూ లోలోపల నా గురించి కుమిలిపోతూనే పోయారని, సినిమా పిచ్చి వదిలి వెనక్కు వస్తేనే నా వాటా నాకు అప్పజెప్పమని అన్నయ్యతో గట్టిగా చెప్పి ఆఖరి శ్వాస వదిలారట.

"నా వాటా పొలం శిస్తుగా 40 వేల రూపాయలు తీసుకెళ్లమని ఇస్తుంటే నాన్న ఆత్మకు విరుద్ధంగా, అన్నయ్య దయాధర్మంగా ఇస్తున్న ఆ డబ్బు వద్దని తిరస్కరించాను. అన్నయ్య కొద్దిగా నొచ్చుకున్నాడు.

"కాకినాడలో ఉన్న రెండురోజులూ నాకు విశ్రాంతి లేకుండా అమ్మ వైపు నుంచి కొందరు, నాన్న తరపువాళ్లు కొందరూ, ఎక్కడో దూరపు బంధు బలగమంతా ఊడిపడి కొందరూ వ్యాపారం పెట్టుకుంటాం సహాయం చేయమని, తన సినిమాలు డిస్ట్రిబ్యూషన్ హక్కులు ఇప్పించమని నన్ను వేధించటం మొదలుపెట్టారు. నాన్న బతికుండగా 'సినిమా వేషగాడు, కులభ్రష్టుడు' అని వెక్కిరించి ఎకసెక్కాలు చేసిన ఈ పెద్దమనుషులకు ఈ సుమన్‌బాబే అవసరమయ్యాడు ఈ రోజు!

"స్థలం మార్పుగా ప్రశాంతంగా ఉంటుం దని నేను ఇక్కడకు వస్తే నా ఆశ నిరాశే అయింది. అమ్మ నన్ను ఓ ఇంటివాడిని కావాలని ఒత్తిడి తీసుకొచ్చింది.

"శ్రీహరి తేనాంపేట్‌లో విడిగా ఇల్లు కొనుక్కుంటానన్నాడు. శ్రీహరి ద్వారా సిటీలోనే రిటైర్డు జస్టిస్ మాధవరావుగారి అమ్మాయి రేవతి చాలా సోషియబుల్ యువతి అని నాకు ప్రపోజ్ చేశాడు. ఓ శుభ ముహూర్తాన అమ్మ, అన్నయ్య, రమలను పిలిచి పెళ్లి చూపులు కానిచ్చాను. అమ్మాయి ఆధునికంగా, చురుకుగా ఉంది కనుక ఈ సినిమా వృత్తిలో ఉన్న నాకు అన్నివిధాలా మేడ్ ఫర్ ఈచ్ అదర్ జంటగా ఉంటారని చెప్పడంతో నా ఇష్టానికి మరింత బలం చేకూరి తాంబూలాలు పుచ్చుకున్నాం.

"నా పెళ్లి రంగరంగవైభవంగా జరిగింది. సినీ ప్రముఖు లెందరో వచ్చారు. అన్ని సినీ పత్రికలూ ఫోటోలతో, ప్రత్యేక శీర్షికలతో నా పెళ్లి వివరాలు

డిసెంబర్

ప్రచురించాయి.

"నేను కూడా టి. నగర్‌లో రెండంతస్తుల భవం కొన్నాను. కాకినాడలో కూడా నా ఆస్తి అనే దొకటి వు ఊరులో ఉండాలని కొని అద్దెకిచ్చాను.

"నౌకర్లూ, చాకర్లూ ఏర్పడ్డారు. సినిమాల నం పెరగడంతో విశ్రాంతి తీసుకోవటానికి, ఇంటి భోజ తినడానికి కూడా తీరిక ఉండేది కాదు. అవకాశా అన్నప్పుడు రావు. దీపముండగానే ఇ చక్కబెట్టుకోవాలి. సంపాదించాలి, ఎవ సంపాదించనంత సంపాదించాలి - అదే నిరం కృషి!

"ఈ సమరంలో కిరీటం లేని చక్రవర్తుల్లా రా చేస్తున్న అగ్ర నటులైన ఇద్దరు హీరోలు నా ప్రసి మరుగున పడ్డారు.

"శ్రీహరి కూడా చాలా పాపులర్ రైట రయిపోయారు.

"నా భార్య రేవతి నగరంలో లీడింగ్ సొసైటీ ఉమన్‌గా తన స్వంత వ్యక్తిత్వం పెంచుకుని, ఎన్నో మహిళా సమాజాలకు, క్లబ్బులకు అధ్యక్షురాలుగా, కార్యదర్శి హోదాలో బిజీగా తిరుగుతూ ఉంటే మే మిద్దరం కలసి మనసారా గడిపిన క్షణాలు యుగాలుగా చెప్పుకోవచ్చు.

"శ్రీహరి మొత్తం నా సినీ జీవితం స్వీయ చరిత్రగా రాశాడు.

"అరుదుగా దొరికే విశ్రాంతి సమయాలలో ఏకాంతంగా కూర్చుని గతాన్ని ఆలోచించుకుంటుంటే మొదటి చిత్రంలో నా గొంతే నూటు కా దన్న అదే నిర్మాతలు ఈ రోజు నావంటి మహా నటుడు లేడని, ఒక చిత్రానికి కనీసం డేట్స్ కోసం నా గుమ్మం ముందు పడిగాపులు పడుతుంటే ఈ సినీ జగత్తు ఎంత మాయతో కూడినదో నాకే ఆశ్చర్యం వేస్తుంది.

"ఈ వ్యామోహం, కీర్తి కాంక్ష వలలో పడి ఎంతోమంది హీరోలుగా, హీరోయిన్లుగా కావాలని కలలు కని, మోసగాళ్ల మాయలో చిక్కుకుని నైతింగా, ఆర్థికంగా పతనమై ఈ రంగుల మాయ గారడీ మత్తునుంచి బయటపడలేక జూనియర్ ఆర్టిస్టులుగా మిగిలిపోయిన ఎందరినో నే నెరుగుదును. కొంతమంది తారాజువ్వలా జెట్ స్పీడులో పై కెదిగిపోయి తమను చుట్టుకున్న వ్యసనాలను వదులుకోలేక సంపాదించిన ఐశ్వర్యాన్ని అంతా పోగొట్టుకుని చివరి దశలో చందాల మీద అంత్యక్రియలు జరిపించుకున్న ఎందరో మహానుభావుల జీవితాలు నాకు తెలుసు.

"ఈ మద్రాసు సినీ పరిశ్రమ ఎంతమందినో మింగేసింది. ఎంతమందినో తారాస్థాయి కెగదోసింది.

"ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో జీవితాన్ని మలుచుకున్నవారు చిరస్థాయిగా నిలబడ్డారు. పరిశ్రమ వారిని చూసి భయపడింది కూడా.

" కీర్తి కండూతి అనేది ఒక భయంకరమైన వ్యసనం. ఆ త్వికులు వ్యసనాలు ఏడుగా గుర్తించారు. ఇది ఎనిమిదో వ్యసనం.

"కాలచక్రంలో నా ఐశ్వర్యంతోపాటు నా కుటుంబమూ పెరిగింది. మేము నలుగుర మయ్యాము. సంతానంలో అబ్బాయి ప్రకీర్తి, అమ్మాయి సంధ్య పది, ఎనిమిదేళ్ల వాళ్లయ్యారు.

"రేవతికీ, నాకూ కూడా తీరిక లేకపోవడంతో ఒక గోవాకు చెందిన యువతి గవర్నెస్‌గా ఉంటూ మంచి సభ్యతా, నడవడులతో పెరిగి పెద్దయ్యారు. బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు.

వాళ్లను మళ్లీ నా వారసులుగా ఈ వృత్తిలో దించకూడదని పై చదువుల స్థాయిలో ఈ సినిమా ప్రభావానికి దూరంగా ఉండేలా హాస్టల్‌లో ఉంచి చదివించాను.

"నా సంపాదన ఆదాయ నియంత్రణ శాఖ వారి పరిధులు దాటి విస్తరిస్తోంది. కాకినాడలో ఒక ఇల్లు కొన్నాను. భూములు, వాహనాలు - ఒక టేమిటి, దగ్గర బంధువు లందరి పేరన పలు సంస్థలు వెలిశాయి. అందులో సినిమా వంపిణీలు, భవన నిర్మాణం, ప్లాస్టిక్ పరిశ్రమ వంటివి ఎన్నో స్థాపించాను.

"శ్రీహరి హైదరాబాద్ తరలిపోయి ఓ దినపత్రిక ప్రచురణ సంస్థ నెలకొల్పాడు. వాడి కుటుంబమూ విస్తరించింది. మన స్వంత రాష్ట్రంలోనే చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలని ప్రముఖు లందరూ సంకల్పించడంతో నాంది * ప్రస్తావనగా రెండు భవంతులు కొని, వెళ్తూ, వస్తున్నాను.

"నా వయసు పై బడి పిల్లలు స్వతంత్రు లవుతున్నారు. అమ్మాయి సంధ్యను గుంటూరులో ఒక జిల్లా కలెక్టర్ కిచ్చి వైభవోపేతంగా పెళ్లి చేశాను. కట్న కానుకలు సంధ్య రెండు తరాలు వెనుకకు చూసుకోకుండా ఉండేలా స్త్రీ ధనం ఏర్పరిచాను.

"నా ఆస్తుల అకౌంట్లు చూసే ఆడిటరు నా ఆదాయాన్ని పన్నుల బెడద నుంచి కాపాడుకోవాలంటే కృత్రిమంగా మా భార్యాభర్తలు విడాకులు తీసుకుని వేర్వేరు కుటుంబాలుగా లెక్కలు చూపించట మొక్కటే శరణ్య మని సలహా ఇచ్చాడు.

"జీవితంలో ఇది చరమ దశ.

"విశ్రాంతి లేకుండా కూడబెట్టిన ఈ ఐశ్వర్యం నాకు నా కుటుంబ శాంతినీ, సౌఖ్యాన్నీ దూరం చేసింది. నిజమైన అభిమానమూ, అంతఃకరణలూ దూర మయ్యాయి. నా ఆశ్రయం కోరి వచ్చిన ప్రతివారూ నా నుంచి కోరినది డబ్బే!

"స్వేచ్ఛగా, స్వతంత్రంగా కుటుంబం మధ్య మనసులు విప్పి మాట్లాడుకుని అహ్లాదంగా గడిపే క్షణాలే కరవయ్యాయి. మా అందరి మధ్య సంబంధం వ్యాపారాత్మకం.

"నా సగం ఆస్తిని రేవతి పేర పెట్టి వేరే భవంతి కొన్నాను. మే మిద్దరం విడాకులు తీసుకున్నా మని ప్రముఖపత్రిక లన్నీ సంచలనాత్మక విశేషంగా ప్రకటించాయి.

"అది చదివిన రోజు నా గుండె లోతున నేను పర్ష వేదన బీభత్స మై మనసును కుదిపివేసింది.

"ప్రకీర్తి ప్లాస్టిక్ ఇంజనీరింగులో ప్రవీణుడై అమెరికా నుంచి తిరిగి వచ్చి హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ నెలకొల్పాడు.

"అన్ని విధాలా విసుగెత్తిపోయిన నాకు ఈ సినీ జీవితం విరక్తి పుట్టించింది.

"నిర్మాతల ఒత్తిడిపై అరవయ్యో పడిలో కూడా పదహారేళ్ల కథానాయికతో డ్యూయెట్లు పాడుతూ నటించడం నాకే ఎబ్బె ట్టనిపించింది. చిత్ర నిర్మాణంలోనూ, ప్రేక్షకుల అభిరుచులలోనూ కొత్త నీరు రావడంతో క్రమంగా నాకు అవకాశాలు తగ్గ నారంభించాయి. ఈ మార్పు నాకు చాలా ఆనందమైంది.

"ప్రజలు నన్ను మరిచిపోవాలి! నేను తెరమరుగున పడాలి! స్వేచ్ఛగా, ఆనందంగా నా కుటుంబంతోనే నేను గడపాలి - ఇదే అహర్నిశం నా ఆవేదన.

"ఎల్లుండి నా పుట్టినరోజు. ఇరవై అయిదు వసంతాలు ఎంతో కనులపండువుగా నిర్మాతలు, అభిమాన సందోహాల మధ్య ప్రగల్భంగా జరిగే పర్వదినం.

"గేటు దర్వాన్ వచ్చి ఒక కవరు రేవతి పంపిం దని నా చేతికిచ్చాడు.

"ఎంతో ఆత్రతగా, ఆందోళనతో కవరు చింపి చదువుతున్నాను.

"నా జీవిత నౌక కూలిపోయింది. నా చుట్టూ అంధకారం! ఈ నేల తల్లి కంపించి అందులో నేను తునా తునకలై క్రుంగిపోయి పడిపోతున్నట్లుగా ...

"కళ్లు నలుముకుని మళ్లీ చదివాను.

"పది సంవత్సరాలు మనం యాంత్రికంగానే కాపురం చేశాం. అందరికీ పుట్టినట్లే మనకీ ఇద్దరు పిల్లలు పుట్టారు. నేను ఎన్నడూ ఐశ్వర్యం, ఈ సంపదలూ మీ నుంచి కోరుకోలేదు. ప్రతి భార్యా కోరుకునే నిండు ప్రేమ. రెండేళ్ల క్రితం రాజీవ్ అనే డాక్టరు నా జీవితంలో ప్రవేశించి నేను పోగొట్టుకున్న వన్నీ అతనిలో చూశాను, పొందాను. ఈ ఉత్తరం అందేనాటికి మేం జాంబియాలో ఉంటాం. నా గురించి మీరు ప్రయత్నం చేయడం శుద్ధ దండుగ. నా పేరున మీరు రాసిన ఆస్తు లన్నీ తిరిగి మీకే అప్పజెపుతూ రాసిన వీలునామా ప్లీడరు విశ్వనాథం గారి దగ్గర తీసుకోండి."

"మెదడులో నరాలన్నీ కదిలిపోతున్నాయి.

"ఒక్క గావు కేక పెట్టాను.

"తర్వాత ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్‌తో ప్రకీర్తి నన్ను హైదరాబాదు తీసుకెళ్లాడు.

"మద్రాసులో ఆస్తు లన్నీ అమ్మేశాం. ఈ మద్రాసులోనే తన తండ్రి మాట జవదాటి కాలు పెట్టాడు. కీర్తి కాంక్ష వలయంలో చిక్కుకుని ఎంతో ఎత్తుకు ఎదిగాడు. ఈ రోజు తాళి కట్టిన భార్యకు దూర మయ్యాడు.

"ప్రకీర్తి పెళ్లి జరిగింది. అతని పిల్లలలో తను కోల్పోయి ప్రేమ, ఆప్యాయతలు చూసుకుంటూ రోజులు వెళ్లబుచ్చుతున్నాడు."

** ** **

"అర్థమైంది, మామయ్యా ఆ విలేకరి నెందుకు పంపేశారో" అంది కోడలు.

మందహాసం చేశాడు మామగారు. ★